ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 24-10-2025 పేజీలు : 6



## "తేజస్వీ స్కూల్‌లో విద్యార్థుల

# వరస మరణాలు

### తల్లిదండ్రుల ఆందోళన



హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):
హనుమకొండలోని నయీమ్ నగర్ ప్రాంతంలో ఉన్న తేజస్వీ స్కూల్‌లో విద్యార్థుల వరస మరణాలు తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు దారితీశాయి. నెలరోజుల క్రితం ఆ స్కూల్‌లో ఒక విద్యార్థి ఆడుకుంటూ కిందపడటంతో హార్ట్ అటాక్ వచ్చి మృతి చెందగా, తాజాగా మరో విద్యార్థి మరణం చోటుచేసుకుంది. నాలుగవ తరగతి విద్యార్థి బానోతు సుజిత్ ప్రేమ్ గురువారం క్లాస్‌రూమ్‌లో అకస్మాత్తుగా కిందపడిపోయాడు. వెంటనే ఉపాధ్యాయులు అతన్ని సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి సుజిత్ బ్రెయిన్‌డెడ్‌గా మారినట్లు, అనంతరం మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా ఉన్న తమ కుమారుడు ఎలా ఇంతలోనే చనిపోయాడో అర్థం కావడం లేదని, స్కూల్ యాజమాన్యం కొట్టడంతోనే ఇలాంటి పరిణామం జరిగిందని వారు ఆరోపించారు. స్కూల్ ఎదుట పెద్ద ఎత్తున తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు



దిగారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వరసగా విద్యార్థుల మరణాలపై విద్యాశాఖ అధికారులూ విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## ఆ మూలమలుపులోనే

# దాగివుంది యమపాశం

- ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు.. అధికారులు పట్టించుకోకపోతే ప్రజల బతుకులు ముక్కలు
- జాగ్రత్తగా వెళ్లకపోతే అక్కడితో నీఆయుష్ తీరినట్టే
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి



పర్వతగిరి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):
పర్వతగిరి మండల కేంద్రం నుంచి నెక్కొండ, నర్సంపేట, ఇస్లావత్ తండా గ్రామం మీదుగా రెడ్లవాడ వరకు వెళ్లే ప్రధాన రోడ్డు పొలుకమ్మ చెరువు కట్ట స్మశానవాటిక నుండి మూల మలుపులతో ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై ముళ్ల పొదలు.. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదానికి కారణమవుతుంది. పర్వతగిరి శ్మశాన వాటిక, సబ్ స్టేషన్ సమీపం నుంచి ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధి దాటి నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామం వరకు దాదాపు ఏడు కిలోమీటర్ల మేర రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది.మిగతా 4లో...

## జీ ప్లస్ 1 తరహాలో
## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**హర్షం వ్యక్తం చేస్తున్న**

**చిన్న ప్లాట్ ఉన్న లబ్ధిదారులు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. పట్టణ ప్రాంతాల్లో చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ ప్లస్ 1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

4లో...

## రైతుల బాధలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**కోరుకొప్పుల నగేష్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు**



**జఫర్ గడ్ ప్రజా జ్యోతిఅక్టోబర్ 24:**
జఫర్ గడ్ మండలం లో రైతు సమస్యలపైన జిల్లా కార్యవర్గ సభ్యులు తౌటి సురేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశం నీ ఉద్దేశించి మాట్లాడం జరిగింది.జఫర్ గడ్ మండలం లో గత సీజన్ లో కూడా రైతుల ధాన్యం కొనడం లో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేసింది ఫలితం గా రైతులు అనేక సమస్యలు పడటం జరిగింది అయిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి జఫర్ గడ్ మండలం లో ఐకేపీ సెంటర్ లు మొదలు పెట్టక పోవడం సిగ్గుమాలిన చర్య గా భావిస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి కారణం అయినా రైతులను పట్టించుకోక పోవడం అన్యాయం రైతులకు ఇస్తాను అన్న బోనస్ లు ఇప్పటికి చెల్లించడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతుల జీవితాల్లో వెలుగులు వస్తాయి అనుకుని భ్రమ పడ్డ రైతులు కన్నీరు కారుస్తున్నారు.రైతులకు యూరియా సక్రమంగా అందించలేదు ఏదో ఒక విధంగా పంటలు పడించిన వరి కోత సమయం లో కరెంట్ సమస్యలు రైతులను నిండా ముంచాయనికాంగ్రెస్ ప్రభుత్వం మరియు శాసనసభ్యులు కడియం శ్రీహరి రైతులకు అన్యాయం చేసే ప్రయత్నాలు ఇలానే కొనసాగిస్తే మీ అధికారం కోసం ముందు పడ్డ రైతులే మిమ్మల్ని అధికారం నుండి దింపుతారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో పతనం వైపు వెళ్లడం ప్రజలు గమనిస్తున్నారు అని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గీత సెల్ జిల్లా కన్వీనర్ మేరుగు రామరాజు గౌడ్ మండల ఉపాధ్యక్షులు సింగారపు రమేష్ స్థానిక సంస్థల మండల కన్వీనర్ మారేపల్లి రవి మన్ కి బాత్ మండల కన్వీనర్ గిరాగోని యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

## ఇందిరా పార్కు వద్ద బిసి,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా ను విజయవంతం చేయండి



**టేకుమట్ల అక్టోబర్ 23 ప్రజాజ్యోతి న్యూస్ :**
బీసీ,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ,ఆధ్వర్యంలో అక్టోబర్ 24 న హైదరాబాదులో జరగబోయే ధర్నా కార్యక్రమం గురించి టేకుమట్ల మండల బీసీ,జేఏసీ,కన్వీనర్ నెరెళ్ల రామకృష్ణ గౌడ్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 42% బీసీ రిజర్వేషన్లు సాధించుటకు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి,జస్టిస్ ఈశ్వరయ్య,రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి,బీసీ,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ,రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ బాలరాజుగౌడ్ అన్ని బీసీ సంఘాల మద్దతుతో ఇందిరా పార్కు వద్ద హైదరాబాదులో నిర్వహిస్తున్న భారీ ధర్నా కార్యక్రమానికి బీసీ లందరూఐక్యంగాపాల్గొనిధర్నానివిజయవంతంచేయాలనిపిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో భవిష్యత్తు ప్రణాళిక మహా పోరాటాన్ని ప్రకటించనున్నందున బిసి,ఎస్సీ,ఎస్టీ లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకినపల్లి శ్యామ్,వర్తక సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం,ముదిరాజ్ మండల నాయకులు ఎలవేణిరాజేందర్,పద్మశాలి మండల అధ్యక్షుడు మాచర్ల మహేందర్,నాయిని బ్రహ్మ మండలం అధ్యక్షుడుమేడిపల్లినరేష్,విశ్వకర్మ నాయకులు ఆకోజు దేవేందర్,పద్మశాలి మండల నాయకులు బండి రాజేంద్రప్రసాద్, మైనారిటీ మండల నాయకులు ఎండి కాజా,యాదవ సంఘం నాయకులు రాజయ్య,రజక సంఘం ఉపాధ్యక్షుడు నిమ్మల స్వామి, మండల నాయకులు వారాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఉండే ఆపద్బాంధవుడు కొండా మురళి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్గొండ రమేష్ గౌడ్**

**- వరంగల్ తూర్పులో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):**
పేద ప్రజలకు ఆపదొస్తే అండగా ఉండే ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్గొండ రమేష్ గౌడ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళీ గౌడ్ దంపతులు, బత్తుల వినోద్ ల నేతృత్వంలో వరంగల్ నగరంలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు స్వీట్లు, పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వరంగల్ నగరంలో గల పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, నోట్ బుక్స్, పెన్నులు, పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి నల్గొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ నేతగా సమాజంలో అగ్రవర్ణాల ఎత్తుగడలను చిత్తు చేస్తూ రాజకీయంగా బలమైన శక్తిగా ఐదుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా ఉంటూ రాజకీయ చదరంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న గొప్ప పోరాట యోధుడు కొండా మురళీ అని కొనియాడారు. పార్టీలకతీతంగా ఎవరికి ఏ ఆపదొచ్చినా ఆ ఇంటి గడపను దాటితే చాలు ఆ ఆపద నుండి కాపాడే ధీరత్వం కలిగిన నాయకుడు కొండా మురళీ అని, ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోని ప్రజలు ఏ సమస్య వచ్చినా కొండా మురళీని తలుచుకొని ఆయన హైదరాబాదులో ఉన్న హన్మకొండలో ఉన్న



ఆయన దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చి వారి సమస్యలను చెప్పుకున్న వెంటనే సమస్యకు పరిష్కారం చూపడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని కొనియాడారు. విప్లవ భావాలు కలిగిన కొండా మురళీ తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడే గొప్ప నాయకుడన్నారు. కొండా మురళీ ఆ గండి మైసమ్మ దీవెనలతో..ఆ పరమేశ్వరుని అనుగ్రహంతో..ఆ భద్రకాళి ఆశీస్సులతో నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని, ఆయన ఎంచుకున్న మార్గంలో మరిన్ని ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షించినట్లు నల్గొండ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు గిరిగిరి పుష్ప, సోమ లక్ష్మి, రాజమణి, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు 24 (నేడు)మహబూబాబాద్ జిల్లా గార్ల లో జరిగే జిపి కార్మికుల రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

**యూనియన్ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు**

**జఫర్ గడ్ ప్రజా జ్యోతిఅక్టోబర్ 24:**
తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 4 వ మహాసభలు మహబూబాద్ జిల్లా గార్ల లో అక్టోబర్ 24 25 తేదీలలో జరుగుతున్నాయి ఈ సందర్భంగా 24వ తేదీనగార్ల పట్టణంలో భారీ బహిరంగ సభ ఉంటుంది ఈ బహిరంగ సభకు జనగామ జిల్లా నుండి వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులు తరలి రావాలని జిపి ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్న యూనియన్ సిఐటియు అనుబంధ గ్రామపంచాయతీ యూనియన్ నే అని రాపర్తి రాజు అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో గ్రామపంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఈ రెండేళ్ల పాలలో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం విధానాలనే అనుసరిస్తుందని విమర్శించారు



గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుచేసి కేటగిరి వారిగా విధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల అందరికీ ఒకే రకమైన వేతనం అందించాలని ఆన్లైన్ లో నమోదు కాని వారి పేర్లను నమోదు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర మహాసభలలో ఈ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 52 వేల మంది సమస్యలను చర్చించనున్నట్లు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి న్యాయమైన డిమాండ్ లు సాధించుకునేందుకు ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.కావున నేడు జరిగే బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి గ్రామపంచాయతీ కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# పలుగుల యూత్ కాంగ్రెస్ కమిటి ఎన్నిక

**కాళేశ్వరం, అక్టోబర్ 23.ప్రజాజ్యోతి:**
మహాదేవపూర్ మండలం పలుగుల యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటిని నియమించారు. రాష్ట్ర ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టి పి సిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ ఆదేశాల



మేరకు పలుగుల గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వవేణి నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పలుగుల యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా మంద వినోద్, ఉపాధ్యక్షులు గా నిట్టూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి పూతల చంద్రశేఖర్, కోశాధికారి పానేం రాజు కుమార్, అధికార ప్రతినిధి గా లేతకారి శంకర్, ప్రచార కమిటి కన్వీనర్ గా నిట్టూరి సంతోష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్మండల అధ్యక్షులు నగేష్యాదవ్మాట్లాడుతూ కాంగ్రెస్పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్తఉత్సాహంగా పనిచేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పి ఏ సి ఎస్ డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు మానేం మహేష్, మాజీ సర్పంచులు ఒడ్డి చంద్రయ్య,మచ్చ రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, నాయకులు శంకర్, మంచినీళ్లరాకేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్

**- ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం నాది - తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్ పరిధి ఉర్సు దర్గా వద్ద రెండు రోజుల క్రితం దుండగులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఘటనకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ధ్వంసం అయిన జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలను సొంత ఖర్చుతో ఏర్పాటుచేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం విగ్రహాల పునఃప్రతిష్ఠించేందుకు నరేందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ గారు మాట్లాడుతూ "సమాజ సంస్కరణకు మార్గదర్శకులైన మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమానత్వం, విద్యా ప్రగతికి కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, 24 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జ్‌లు, బీసీ నాయకులు, యువజన నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం - సమాజం పై ప్రభావం

**- హక్కులు, చట్టాల పై అవగాహన కల్పించిన - ప్రసాద్**



**పలిమెల అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** మాదకద్రవ్యాల నిర్మూలన, హక్కులు, చట్టాల పై పలిమేల మండలంలోని పంకెన కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం రోజున అవగాహన సదస్సును మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి ఆదేశాలతో మిషన్ పరివర్తన లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలన పై ఏర్పాటు చేస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని పంకెన కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినిలకు మాదకద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం, బాలల హక్కులు, సమస్యలు, చట్టాలపై, చైల్డ్ హెల్ప్ లైన్ లపై జిల్లా మహిళా సాధికారత కేంద్ర సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు అనంతరం వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని ముఖ్యంగా యువతను నాశనం చేస్తుందని అందరి భాగస్వామ్యంతోనే మదకద్రవ్యా రహిత సమాజాన్ని నిర్మించగలమని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఈ దిశగా కృషి చేయాలని, మదకద్రవ్యాల వలన శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను వివరించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే స్పందించి డైలీ హండ్రెడ్ తోపాటు పలు లైఫ్ లైన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. మహిళా సాధికారత కేంద్ర ఇంచార్జ్ కోఆర్డినేటర్ అనూష, మమత బేటి బచావో బేటి పడావో పథకంపై విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తూ, బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై కులం కుశంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు, విద్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# నేడు జరగనున్న బీసీ ధర్నా లో బీసీ లందరూ పాల్గొనాలి

**బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 23:** బీసీల రిజర్వేషన్ కోసం 24నా జరగనున్న ఛలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ ఆజాద్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం మహేందర్ ప్రైవేట్ వేదిక లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ,అక్టోబర్ 24 వ తేదీన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవిలు, విశారదన్ మహరాజ్ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీసీ సంఘాలు, కుల సంఘాలు బీసీ కులస్తులు గ్రామస్థాయి నుంచి మండల జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.గత7 సంవత్సరాలుగా బీసీ ప్రజానీకం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలోఎందుకు నష్టపోతున్నాం ఎలా నష్టపోతున్నాం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి తెలుసుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఇప్పటివరకు నష్టపోయింది చాలు ఇకనుంచి అయిన వారి పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా నాయకులు కృష్ణ, రమేష్, బిక్షపతి, సలీం ,లక్ష్మణ్ కుమార్, ఉమార్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ తేజశ్రీ స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు



**హనుమకొండ 23 అక్టోబర్ (ప్రజాజ్యోతి):** హనుమకొండలోని తేజశ్రీ స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు, స్కూల్ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన హనుమకొండలోని నయీమ్ నగర్ లో ఉన్నటువంటి తేజస్వి స్కూల్లో విద్యార్థుల వరసమరణాలు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి..నెల రోజుల కిందట ఒక విద్యార్థి ఆడుకుంటూ కింద పడి హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడంతో భారీ ఎత్తున బంధువుల వచ్చి ఆందోళన చెప్పటారు.ఈ ఘటన మరువక ముందే నాలుగవ తరగతి చదువుతున్న బానోతు సుజిత్ ప్రేమ్ అనే విద్యార్థి క్లాస్ రూమ్ లోనే కింద పడదంతో స్కూల్ యాజమాన్య హాస్పిటల్ కి తీసుకెళ్లారు.విద్యార్థికి పరీక్షించి డాక్టర్లు బ్రెయిన్ డెడ్ కావడంతో చనిపోయాడని నిర్ధారణ చేశారు.

# రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి అక్టోబర్ 23/ ప్రజా జ్యోతి /** రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగరలని టిపిసిసి ఉపాధ్యక్షులు పలుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు క్రమశిక్షణ సేవా భావం సమన్వయంతో పని చేస్తూ పార్టీ బలోపేతం కు గ్రామాల వారిగా ప్రజలతో పార్టీ సిద్ధాంతాలను ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, దరవత్ సురేష్ నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యకేష్, యువజన గ్రామ అధ్యక్షులు, పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గా రామగిరి రాజు



**మహాముత్తారం,అక్టోబర్ 23.ప్రజాజ్యోతి:**మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండలకమిటీని న్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా లింగమళ్ళ సడవలి రావ్,అధ్యక్షులుగా రామగిరి రాజు ప్రధాన కార్యదర్శులుగా పులియాల సురేష్,లింగమల్ల శంకర్,భూతం మధుకర్, ఉపాధ్యక్షులుగా పంగ సురేష్ ఉయ్యాల రాజ్ కుమార్,శంకర్ కార్యదర్శిగా రేవెలి లక్ష్మణ్ సహాయ కార్యదర్శి చాట్ల అంజిబాబు కార్యనిర్వహణ కార్యదర్శిగా పొడెం దామోదర్ ప్రచార కార్యదర్శి గుండు ధర్మ కార్యదర్శిగా వెల్పుల రావణ్ కార్యవర్గ సభ్యులుగా నగేష్ తాళ్ల పెల్లి లక్ష్మణ్ మంతెన రాజబాబు పంగ సురేందర్ రామిల్ల సురేష్ రేణిగుంట్ల సంతోష్, పుట్టల పోచయ్య ముఖ్య సలహాదారుగా గంధం రాజేష్ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కార్యవర్గ సభ్యులు లింగాల రామన్న, సింగరేణి ఎస్సీ ఎస్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు రాజలింగం, ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్,జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జి కందుగుల రాజన్నలు పాల్గొన్నారు.

# 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో సమావేశం

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గురువారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన నెక్కొండ మండలంలోని పత్తిపాక, వెంకటాపూర్, నెక్కొండ గ్రామాలరైతులకు అవార్డ్ పాస్ చేసేందుకు ఆర్బిట్రేషన్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎన్ హెచ్ ఇంజనీరింగ్ అధికారి భూక్య ఈశ్వర్ కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ సుజాత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆ మూలమలుపులోనే దాగివుంది యమపాశం

- ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు.. అధికారులు పట్టించుకోకపోతే ప్రజల బతుకులు ముక్కలు
- జాగ్రత్తగా వెళ్లకపోతే అక్కడితో నీఆయుష్ తీరినట్టే
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి





**పర్వతగిరి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రం నుంచి నెక్కొండ, నర్సంపేట, ఇస్లావత్ తండా గ్రామం మీదుగా రెడ్లవాడ వరకు వెళ్లే ప్రధాన రోడ్డు పొలుకమ్మ చెరువు కట్ట స్మశానవాటిక నుండి మూల మలుపులతో ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై ముళ్ల పొదలు.. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదానికి కారణమవుతుంది. పర్వతగిరి శ్మశాన వాటిక, సబ్ స్టేషన్ సమీపం నుంచి ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధి దాటి నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామం వరకు దాదాపు ఏడు కిలోమీటర్ల మేర రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని భూక్యా తండా, మూడు తండా, మూడు బిచార్య తండా, ధరంసోత్ తండా, మంగళిబోడు తండా, నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామ పరిధిలోని హస్లి తండా, అజ్మీరా తండా ప్రజలు, రైతులు ఈ రోడ్డు ద్వారానే రాకపోకలకు సాగిస్తున్నారు. అలాగే రేయింబవళ్ళు మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు ప్రయాణికులు, వాహనదారులు ఈ రోడ్డును ఆశ్రయిస్తున్నారు. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఈ రహదారిపై మూల మలుపులు, ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఆర్ అండ్ బీ అధికారులు,



గ్రామాల్లో ప్రత్యేక అధికారాలు ఉన్నా, వారు కనీసం అటు వైపు కన్నెత్తి చూడని దుస్థితి నెలకొంది. పంచాయతీలకు సరైన నిధులు మంజూరు కావడం లేదని అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. సర్పంచ్ వ్యవస్థ అనంతరం ప్రత్యేక అధికారాలను నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి పనితీరును పర్యవేక్షణ చేయడం లేదు. దీంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారాలు ఎలాంటి పనులు చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలు, ధ్వంసమైన చోట మరమ్మతు చేయించడం వంటి పనులను ఆర్అండ్ బీ అధికారులు మరిచారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఈ ప్రమాదకరమైన రోడ్డుపై వెళ్లాలంటే అరిగోస పడుతున్నారు. ఇక మూల మలుపుల వద్ద మృత్యువు కాపు కాచి ఉంటోందని, ఎదురుగా వచ్చే వాహనం కనబడక భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాహనదారులు అంటున్నారు. ఈ రోడ్డుపై ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి చాలా మంది గాయపడ్డారు. ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, మలుపులతో వాహనం కనబడక అనేక మంది ప్రమాదానికి గురయ్యారు. ఆర్ అండ్ బీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సైతం స్పందించక పోవడంతో అభివృద్ధి ఆమడదూరంలో ఉందని ప్రజలు అంటున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కి అధికారులతో సమావేశం నిర్వహించిన యశస్విని రెడ్డి


**పాలకుర్తి అక్టోబర్23/ ప్రజా జ్యోతి /** నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించేందుకు పంచాయ తీరాజ్ శాఖ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం గురువారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హైదరాబాద్ బంజారాహిల్స్ లో తమ నివాసంలో నిర్వహిం చడం జరిగినది.ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రహ దారుల నిర్మాణాలు, సౌకర్యాలు,గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి గ్రామాలలో డ్రైనేజీ సమస్యల గురించి చర్చిం చారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని, చేపట్టిన ప్రతి పనిని పూర్తి



చేయాలని ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి విభాగం సమ న్వయంతో పనిచేయాలని తెలిపారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష చేసి, అవసర మైన నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి తెలుసుకు న్నారు. గ్రామీణ ప్రాంతాల్లోరహదారుల మరమ్మతులు,బావులపునరుద్ధరణ, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ, డి ఈ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పోస్టులు

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ప్రొఫెసర్స్ (04) పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్స్ (12) పోస్టులు, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ (13) పోస్టులు కాంట్రాక్ట్ బేసిస్, సినియర్ రెసిడెంట్ (ఎస్ఆర్) (23) పోస్టుల భర్తీ కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్లలో ఖాళీలు ఉన్నాయన్నారు. నవంబర్ 05 న చంపక్ హిల్స్ మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎం.సి.హెచ్)



కార్యాలయము 2వ అంతస్తు లో ప్రిన్సిపాల్ కార్యాలయములో ఉదయం 10:00 నుండి 11:00 వరకు దరఖాస్తులను స్వీకరించబడునని 11: 00 గంటల నుండి 4:00 గంటల వరకు వాక్ – ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడునని తెలిపారు, ఆయా కేటగిరి కి సంబంధించిన దరఖాస్తులు నుండి ఒరిజినల్ డౌన్ లోడ్ చేసుకుని అర్హత సర్టిఫికల్లతో ఇంటర్వ్యూకి హాజరు కావాలని కోరారు.

# పత్రికా కార్యాలయంపై దాడి అమానుషం

-బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

-కాంగ్రెస్ నేతల తీరును ఖండిస్తున్నాం

- జనగామ జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్



**దేవరుప్పుల అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి):**-నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాదిగ జర్నలిస్టుల ఫోరం (ఎంజేఎఫ్) జనగామ జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్ అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం,భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

బీసీ నాయకుడు చిలువేరు లింగం

**తరిగొప్పుల అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో, పోలీసులు బీసీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారు.బిసి నాయకులు తెలిపారు ఈ సందర్భంగా అరెస్ట్ అయిన బీసీ నాయకుడు చిలువేరు లింగం



మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు కాంగ్రెస్ పార్టీలోనే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం అవివేకం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను శాస్త్రీయంగా అమలు చేసి, స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి" అని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయినా నాయకులు బుస యాదగిరి, నేతుల సత్తయ్య, సుంకరి యాదగిరి, కొండ కుమార్ లను ముందస్తు అరెస్ట్ అయ్యారు.

# జీ ప్లస్ 1 తరహా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

హర్షం వ్యక్తం చేస్తున్న చిన్న ప్లాట్ ఉన్న లబ్ధిదారులు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. పట్టణ ప్రాంతాల్లో చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ ప్లస్ 1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 400 చ.అ నిర్మాణం చేపట్టలేని ప్లాట్లలో జీ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునేందుకు సర్కారు సడలింపు ఇచ్చిందని, కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని పేర్కొందని కిచెన్, బాత్‌రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో రూఫ్ నిర్మించాక రూ.లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్స్ నిర్మించాక మరో రూ.లక్ష, గోడలు నిర్మించిన అనంతరం రూ.2 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును విడుదల చేస్తారన్నారు. ఇప్పటివరకు 5793 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 4950 గ్రౌండింగ్ అయ్యాయని 2322 బెస్మెంట్, 833 రూఫ్ లెవల్, 920 స్లాబ్ లెవల్, 25 గృహాలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయ్యాయన్నారు. జనగాం పట్టణం కి సంబంధించి 318 ఇల్లు మంజూరు కాగా, 259 గ్రౌండింగ్ అయ్యాయని ఇద్దరు లబ్ధిదారులు, అలాగే స్టేషన్ ఘనపూర్ లో ముగ్గురు లబ్ధిదారులు జీ o1 నిర్మాణమ్ కి దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు 77 కోట్ల 28 లక్షలు లబ్ధిదారులకు చెల్లించామన్నారు.



# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షునిగా కుంభం రమేష్ యాదవ్ నియామకం

**జనగామ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 ( ప్రజాజ్యోతి) :** తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షునిగా కుంభం రమేష్ యాదవ్ నియామకం అయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా భూస రమేష్ యాదవ్, కన్వీనర్‌గా షానూర్ బాబా నియామకం అయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్‌రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం వీరిని నియమించారు. ఈ నియామకం ఏడాది పాటు అమల్లో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన టీజేయూతోనే సాధ్యమని, కష్టపడి పనిచేసే ప్రతి సభ్యునికి యూనియన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. టీజేయూ స్ఫూర్తిని ప్రతి మండలానికి చేర్చడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ నియామకాలపై రాష్ట్ర, జిల్లా స్థాయి



నాయకులు అభినందనలు తెలియజేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు యూనియన్ బలోపేతం, జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ ఫఖిరుద్దీన్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మరాఠి కృష్ణమూర్తి, జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలి

**భాజపా జిల్లా అధ్యక్షులు సొడ రమేష్**

**పాలకుర్తి అక్టోబర్ 23 / ప్రజాజ్యోతి/** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సొడ రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేస్తూ 42% రిజర్వేషన్ను కేటాయిస్తున్నట్లు శాసనసభలో బిల్లు ప్రవేశపె డితే బిల్లుకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు తెలియజేసిందని వారు కావాలని హైకోర్టులో కేసు వేయించి దానిని ఆపించిన వారు రాష్ట్ర ప్రభుత్వమే అన్నారు .బీసీ రిజర్వేషన్ బిల్లులో ఇతర మతస్థులను తొలగించినట్లయితే పార్ల మెంటులో బిల్లు ప్రవేశ పెట్ట డానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక వర్గానికి చెందిన మతస్థులను మాత్రమే



అభివృద్ధి చేసే విధంగా తప్పుడు సర్వేలు చేపించరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి సతీష్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు,మండల ఉపాధ్యక్షుడు సంతోష్, నాయకులు శివ కృష్ణ, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య సంగ్రహణ సహిత నగరోత్సవం

**పరకాల, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** పరకాల శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో జరగబోయే మహా రుద్రయాగానికి శని, ఆది, సోమ వారాలలో సకల ధాన్య సంగ్రహణ సహిత నగరోత్సవం అత్యంత వైభవముగా ప్రారంభించబడునని మహా రుద్రయాగ కమిటీ తోపాటు ఆలయ అర్చకులు కోమాళ్ళపల్లి సంపత్ శర్మ తెలిపారు. వారు మాట్లాడుతూ మూడు రోజులు అనగా శని, ఆది, సోమవారములలో పరకాల పట్టణములోని ప్రతి వీధులలో ధాన్య సంగ్రహణ వాహనము వచ్చునని,కావున భక్తులు తమ ఇంటి నుండి ధాన్యమును సమర్పించి స్వామి వారి ఆశీస్సులు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలువురు రాజేశ్వరరావు, మహా రుద్రయాగ కమిటీ అధ్యక్షుడు ఎర్ర లక్ష్మన్న, ఆలయ కమిటీతో పాటు మహా రుద్ర యాగ కమిటీ



పాపుశెట్టి అనిల్, సుంకరి రామన్న, తోట రవీందర్, ఆముదాల పెల్లి అశోక్ గౌడ్, వావిలాల రాము, కొత్తపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర పల పుష్ప వేడుకలకు హాజరైన

**మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 23:** గణపురం మండలం బుద్దారం గ్రామములో జంగిలి కావ్య శంకర్ కూతురు వైష్ణవి నూతన వస్త్ర పల పుష్ప వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన.

మాజీ ఎంపీపీ విడిదినేని అశోక్ వారివెంట విరమల్ల రవికుమార్ విడిదనేని సుధాకర్ కొప్పూరి కిరణ్ కుమార్ బ్రహ్మాచారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహింద్ర సీడ్‌ను నమ్మలేదు.. మా ఊరోళ్లని నమ్మితే నట్టేటముంచేశారు



**పర్వతగిరి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలో మహింద్ర సీడ్ పేరుతో రైతులను నట్టేట ముంచారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు 200 మంది రైతులకు సీడ్ పేరుతో మహింద్ర కంపెనీ వారు విత్తనాలను విక్రయించారని,ఆ సీడ్ వరి పండించిన పంటను వారే కొనుగోలు చేశారని అన్నారు. కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా ఏడు నెలలుగా 200 మంది రైతులకు సంబంధించి రూ. 1.30 కోట్లకు గాను రూ.60 లక్షల వరకు చెల్లించారని, మిగతా రూ.70 లక్షలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గతంలో ఒకసారి వచ్చి రైతులకు సమయం పెట్టి ఆ సమయానికి కూడా డబ్బులు కట్టలేదని వాపోతున్నారు ఎస్సీ మహిళా రైతు మా డబ్బులు ఏమైనాయి అని అడగగా కులం పేరు పెట్టి దూషించారని సదరు మహిళా రైతు ఆరోపణ చేస్తున్నారు.ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రావుల రాజు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు స్పందించి సంబంధిత కంపెనీ తో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మ గెలుపు తథ్యం

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్**



**పాలకుర్తి అక్టోబర్ 23/ ప్రజా జ్యోతి /** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ భార్య సునీతమ్మ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ జోస్యం చెప్పారు. తెలంగాణ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మధుర నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన అనంతరం నవీన్ మాట్లాడుతూ గత10 సంవత్సరాలలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన అభివృద్ధే మాగంటి సునీతమ్మను జూబ్లీహిల్స్ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తున్నారని తెలిపారు. నవీన్ తో ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కత్తి సైదులు, లాకావత్ వెంకట్ నాయక్, సారంగం, గడ్డం హరి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టైలర్ షాపులో సిలిండర్ పేలి వ్యక్తుల గాయాలు

**హసన్‌పర్తి,అక్టోబర్-23(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి ప్రధాన వీధిలోని దినేష్ టైలర్ షాపులో చిన్న గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాత్తు పేలింది. ఈ ఘటనలో బయ్య సదానందం, ఆవుల రంజిత్ లకు స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే హసన్‌పర్తి108 అంబులెన్స్ సిబ్బంది పైలట్ నాగరాజు, మెడికల్ టెక్నీషియన్ ప్రకాష్ స్పందించి గాయపడిన వారిని ప్రథమ చికిత్స చేస్తూ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పేలుడు ప్రభావంతో టైలర్ షాపు పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న హసన్‌పర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**-ప్రారంభించిన వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23,(ప్రజా జ్యోతి):** పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా గురువారం కాజీపేట డివిజన్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కాజీపేట డివిజన్ పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు యువత తలసేమియా పిల్లలకు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సీఐలు కిషన్, సుధాకర్ రెడ్డి, చేరాలు, శ్రీధర్ రావ్, హరికృష్ణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ వీ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన



**పర్వతగిరి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పర్వతగిరి మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో హైస్కూల్ మరయు మోడల్ స్కూల్ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మాట్లా డుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని ఏదైనా సైబర్ ఫ్రాడ్ జరిగితే వెంటనే 1930కి సమాచారం అందిస్తే వెంటనే అప్రమత్తం రికవరీ చేయడానికి సులభం అవుతుందని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అవగా హన కల్పించి మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు విశృంకల పాశావికమైన ఆలోచనల విధానాల వలన ఇటువంటివి చోటు చేసుకుంటున్నాయని, వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు రమేష్, మురళి, అనన్య తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ కాల్పుల ఘటనపై ఎల్కతుర్తి బీజేపీ ఆగ్రహం

**-ఎమ్ఐఎమ్ గుండాలకు దీటుగా సమాధానం ఇస్తాం**

**-బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**



**ఎల్కతుర్తి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో గోశాల నిర్వాహక ప్రతినిధి సోనూ సింగ్‌పై జరిగిన కాల్పుల ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ,తీవ్రంగా స్పందించారు.రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని, నేరస్తులు తుపాకీలు ఊపుతూ తిరగడం ప్రభుత్వ వైఫల్యమని ఆయన విమర్శించారు. గోశాల నిర్వాహకుడు సోనూ సింగ్‌పై దాడి హీనకృతం. మేము ఎమ్ఐఎమ్ గుండాలకు దీటుగా సమాధానం ఇస్తాం. బీజేపీ వెనక్కి తగ్గదు.దేశద్రోహులకు, దుర్మార్గులకు గట్టి బుద్ధి చెప్పే శక్తి ఒక్క బీజేపీకే ఉంది అని శ్రీకాంత్ యాదవ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోందని, మతపరమైన ద్వేషంతో శాంతి భద్రతలను భ్రష్టు పట్టించే కుట్రలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల రక్షణ ప్రభుత్వ ధర్మం. కానీ ఆ బాధ్యతను నిర్వర్తించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు అని మండిపడ్డారు.సోనూ సింగ్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, ధర్మాన్ని కాపాడడం, దౌర్జన్యాలను ఎదుర్కోవడం బీజేపీ కర్తవ్యం. సోనూ సింగ్‌పై దాడి అంటే గోమాత గోశాలపై దాడి చేసినట్టే. ఆ హింసా శక్తులకు బీజేపీ భయపడేది కాదు ప్రతి బీజేపీ కార్యకర్త దేశభక్తితో నిండిన సింహం అని హెచ్చరించారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి**

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**

**వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన**

**గణపురంప్రజాజ్యోతి అక్టోబర్ 23:** పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం గణపురం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు.ఇందులో భాగంగా పిటిషన్ మేనేజ్మెంట్ ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ డైల్ 100 డ్రగ్స్ నిర్మూలన, సైబర్ క్రైమ్ ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో ఉన్న సెట్ ఏ విధంగా పనిచేస్తుందో వారికి ప్రాక్టికల్ గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

మున్సిపల్ కమిషనర్ సుష్మ

పరకాల అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):పురపాలక సంఘం పరిధిలో రోడ్డును ఆక్రమించి నిబంధ నలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణా లను గురువారం పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో తొల గించారు. పాత సీఎస్ఎంఎస్ గోదాం ఏరియాలో అక్రమంగా నిర్మించిన ప్రహరీని కూల్చివేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఆదివారం నిర్వహించే పశు వులు, గొర్లు, మేకల సంత స్థలంలో మహా రుద్రయాగం నవంబర్ మూడో తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నెల 26, నవంబర్ 2న నిర్వహించే సంతను దామెర చెరువు సమీపంలోకి తాత్కాలికంగా మార్చినట్లు కమిషనర్ సుష్మ తెలిపారు.



# పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

**ఎల్కతుర్తి మండల 48 మంది యువకులు రక్తదానం**






**ఎల్కతుర్తి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):**హనుమకొండ జిల్లా మడికొండ గ్రామంలో ఉన్న ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్ శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం నుండి 48 మంది యువకులు స్ఫూర్తిగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.పోలీస్ అమరవీరుల త్యాగస్ఫూర్తి నిస్మరించుకుంటూ సామాజిక సేవలో భాగంగా ఇలాంటి రక్తదాన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని అధికారులు పిలుపునిచ్చారు.